www.nagaranijam.com

PRGI/RNI NO : APTEL/2013/54450

# నగరనిజం జిల్లా అనుబంధం

Published From Rangareddy, Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

Volume : 13 | Issue : 319 | Rangareddy | Editor : Yela Purushothom | 6,Friday,February,2026 | Pages : 4+ | Price : 3/-

## మేడ్చల్ జిల్లా స్థాయి స్పెల్ బీ పోటీల్లో జవహర్ నగర్ విద్యార్థికి ప్రథమ బహుమతి



నగర నిజం న్యూస్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, జవహర్ నగర్, తేదీ: 05 ఫిబ్రవరి 2026మల్కాజ్గిరి బాలుర ఉన్నత పాఠశాలలో మేడ్చల్ జిల్లా స్థాయి స్పెల్ బీ పోటీలను ఘనంగా నిర్వహించారు. జిల్లాలోని వివిధ పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులు ఈ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ పోటీల్లో జవహర్ నగర్ పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి త్రిశాంక్ ప్రతిభ చాటి ప్రథమ బహుమతి సాధించారు. విజేతగా నిలిచిన త్రిశాంక్‌కు మల్కాజ్గిరి ఎంఈఓ మనోహర్ చేతుల మీదుగా బహుమతిని అందజేశారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ, విద్యార్థుల్లో ఆంగ్ల భాషా నైపుణ్యాలను పెంపొందించడంలో స్పెల్ బీ పోటీలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి పోటీల్లో మరింత మంది విద్యార్థులు పాల్గొని ప్రతిభను నిరూపించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆజాం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని విజేతను అభినందించారు.

## జిన్నారం మున్సిపాలిటీ 6వ వార్డులో నక్కిర్తి విష్ణువర్ధన్ ఇంటింటి ప్రచారం



నగర నిజం ఫిబ్రవరి 05 సంగారెడ్డి జిల్లా పటాన్‌చేరు నియోజకవర్గం జిన్నారం మున్సిపాలిటీ పరిధిలోని నల్తూర్ 6వ వార్డులో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న నక్కిర్తి విష్ణువర్ధన్ గ్యాస్ సిలిండర్ గుర్తుతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటిని సందర్శిస్తూ స్థానిక సమస్యలను తెలుసుకొని, పరిష్కారానికి తన ప్రణాళికలను ప్రజలకు వివరించారు.వార్డులో మౌలిక సదుపాయాల అభివృద్ధి,తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తానని ఆయన హామీ ఇచ్చారు. స్వతంత్ర అభ్యర్థిగా ప్రజల స్వరాన్ని నేరుగా మున్సిపాలిటీలో వినిపిస్తానని పేర్కొన్నారు. ప్రచారంలో స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను అభ్యర్థికి తెలియజేశారు.

## మూడో వార్డు కాంగ్రెస్ అభ్యర్థి ఎంబరి స్వప్న మహేష్ యాదవ్ జోరు ప్రచారం



నగర నిజం ఫిబ్రవరి 05 సంగారెడ్డి జిల్లా, పటాన్‌చెరు నియోజకవర్గంలోని ఇంద్రేశం మున్సిపాలిటీ, ఐనోల్ (3వ వార్డు) లో కాంగ్రెస్ అభ్యర్థి ఎంబరి స్వప్న మహేష్ యాదవ్ ఎన్నికల ప్రచారం నిర్వహించడం స్థానికంగా ప్రాముఖ్యత సంతరించుకుంది.కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మరియు పటాన్‌చెరు ప్రాంతంలో చేపట్టిన అభివృద్ధి పనులను స్వప్న మహేష్ యాదవ్ ప్రజలకు వివరించారు. వార్డులోని డ్రైనేజీ, తాగునీరు మరియు మౌలిక సదుపాయాల కల్పనకు తన వంతు కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు.కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని, "హస్తం" గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను మరియు వార్డు ఓటర్లను అభ్యర్థించారు.ఈ ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆమెకు సంఘీభావం తెలిపారు.

## మాదారంలో కాంగ్రెస్ ప్రచార హోరు

- హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆశీర్వదించండి: కాట శ్రీనివాస్ గౌడ్



నగర నిజం ఫిబ్రవరి 05 మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో గడ్డపోతారం మున్సిపాలిటీ మాదారం గ్రామంలో పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ పర్యటించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల తరఫున ప్రచారం చేపట్టి 10వ వార్డు అభ్యర్థి వెంకటేష్ గౌడ్,11వ వార్డు అభ్యర్థి రాజు గౌడ్, 12వ వార్డు అభ్యర్థి శివాని ఠాకూర్, 13వ వార్డు అభ్యర్థి రవి కు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని, మౌలిక సదుపాయాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. గ్రామ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు అవకాశం ఇవ్వాలని కోరారు.ఈ ఎన్నికల్లో తమ విలువైన ఓటును హస్తం గుర్తుపై వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ఎన్నికల నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

- అభ్యర్థుల వ్యయంపై నిఘా.. అధికారుల స్పష్టీకరణ
- ఇంద్రేశం మున్సిపాలిటీ ఎన్నికలపై సమీక్షా సమావేశం
- పాల్గొన్న ఏసీపీ శ్రీనివాస్ రాజు, మాస్టర్ ట్రైనర్ అమరేందర్ రెడ్డి




నగర నిజం ఫిబ్రవరి 05 సంగారెడ్డి జిల్లా పటాన్ చేరు నియోజకవర్గం ఇంద్రేశం మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో అభ్యర్థులు పాటించవలసిన మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎన్నికల నియమావళి) మరియు ఎన్నికల వ్యయంపై గురువారం అధికారుల సమక్షంలో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్థులు అనుసరించాల్సిన నిబంధనలను అధికారులు క్షుణ్ణంగా వివరించారు.మున్సిపల్ ఎన్నికల్లో అభ్యర్థులు చేసే ప్రతి రూపాయి ఖర్చుపై ఎన్నికల సంఘం నిఘా ఉంటుందని అధికారులు తెలిపారు. ప్రచార రథాలు, పోస్టర్లు, సోషల్ మీడియా ప్రకటనలు మరియు సభల నిర్వహణకు అయ్యే వ్యయాన్ని ప్రత్యేక రిజిస్టర్‌లో నమోదు చేయాలని సూచించారు. పరిమితికి మించి ఖర్చు చేసినా లేదా లెక్కల్లో తేడాలున్నా అనర్హత వేటు పడే అవకాశం ఉందని హెచ్చరించారు.రామచంద్రపురం ఏసీపీ శ్రీనివాస్ రాజు మాట్లాడుతూ.. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అభ్యర్థులు సహకరించాలని కోరారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేయడం, మద్యం, డబ్బు పంపిణీ వంటి చర్యలకు పాల్పడితే కఠినమైన సెక్షన్ల కింద కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. అనుమతి లేకుండా ర్యాలీలు, సభలు నిర్వహించకూడదని సూచించారు.మాస్టర్ ట్రైనర్ అమరేందర్ రెడ్డి అభ్యర్థులకు నామినేషన్ ప్రక్రియ మరియు వ్యయ నివేదికల సమర్పణపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో పటాన్‌చెరు ఇన్‌స్పెక్టర్ వినాయక రెడ్డి, సబ్ ఇన్‌స్పెక్టర్ విద్యాచరణ్ రెడ్డి, రిటర్నింగ్ అధికారులు మరియు వివిధ పార్టీల అభ్యర్థులు పాల్గొన్నారు.

## ప్రజాసేవ నా లక్ష్యం అంటున్న బిజెపి అభ్యర్థి కొమరబత్తిని వెంకన్న



ఖమ్మం:(నగర నిజం బ్యూరో)ఫిబ్రవరి 5 ,ఎదుల పురం మున్సిపాలిటీ ఒకటో డివిజన్ బిజెపి అభ్యర్థిగా కొమరబత్తిని వెంకన్న తన గెలుపుకై ఇంటింట ప్రచారంలో జోరుగా కొనసాగిస్తున్నాడు అంతేగాకుండా తను పదవుల కోసం రాజకీయంలోకి రాలేదు ప్రజా సేవ కోసమే నేను అభ్యర్థిగా నిలబడ్డాను కావున నన్ను ఆశీర్వదించి నా యొక్క కమలం గుర్తుపై మీయొక్క అమూల్యమైన ఓటు వేసి అధిక సంఖ్యలో నన్ను గెలిపించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను నేను గెలిచినట్టయితే మన వార్డులో ఉన్న మంచినీటి సమస్య గానీ డ్రైవింగ్ వ్యవస్థ గాని రోడ్ల విషయంలో గాని అన్ని విషయాల్లో మీ కష్టాల్లో సుఖాల్లో పాలుపంచుకుంటూ నేను ఒక పేదరికం నుండి వచ్చిన వ్యక్తిని కాబట్టి మీ యొక్క కష్టసుఖాలు నాకు తెలుస్తాయి కావున నన్ను ఆశీర్వదించి అధిక మెజార్టీతో గెలిపిస్తారని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలన్నీ కూడా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పథకాలే కావున కేంద్ర ప్రభుత్వాల పథకాలను పేరు మార్చి రాష్ట్ర ప్రభుత్వం మా పథకాలు అని ప్రచారం చేస్తున్నారు కావున నన్ను గెలిపించినట్లయితే మీ సమస్యలు ఏమున్నా నేను దగ్గరుండి తీరుస్తానంటూ ప్రజలతో విస్తృతంగా ప్రచారలో కొనసాగిస్తున్నారు

## విస్తృత ప్రచారంలో దూసుకుపోతున్న బానోత్ మోహన్




ఖమ్మం:(నగర్ నిజం బ్యూరో)ఫిబ్రవరి 5, ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీ ఎన్నికల్లో సిపిఎం బలపరిచిన బి ఆర్ ఎస్ పార్టీ ఐదవ వార్డు అభ్యర్థి బానోతు మోహన్ వీధి వీధి విస్తృత ప్రచారంలో జోరుగా కొనసాగిస్తున్నారు అతను తోడుగా టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు మరియు పార్టీ కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని డివిజన్లో మోహన్ గెలుపుకై విస్తృత ప్రచారం కొనసాగిస్తున్నారు ఈ ప్రచారలో గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం చేసినటువంటి అభివృద్ధి పనులు వార్డులో ఓటర్లకు తెలియజేస్తూ మళ్లీ నన్ను గెలిపిస్తే మీరు అభివృద్ధిలో మరియు కష్టసుఖాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాసేవకై నా జీవితాన్ని అర్పిస్తాను అంటూ మోహన్ విస్తృత ప్రచారణ కొనసాగిస్తున్నారు

## బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థి దొడ్ల రాధా రెడ్డిని గెలిపించాలని కోరిన రాగి లతా రెడ్డి




హైదరాబాద్, ఫిబ్రవరి 6 (నగర నిజం) నాగర్ కర్నూల్ జిల్లా మున్సిపల్ ఎన్నికలలో భాగంగా 19వ వార్డు నుంచి బీజేపీ తరఫున కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న దొడ్ల రాధా రెడ్డిని గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హబ్సిగూడ డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు రాగి లతా రెడ్డి పాల్గొని, కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో దొడ్ల రాధా రెడ్డిని గెలిపించాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో బీజేపీ నాయకులు, మహిళా మోర్చా కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ మద్దతు తెలిపారు. ఎన్నికల వాతావరణం ఉత్సాహభరితంగా నెలకొంది.

## ఏదులాపూరం మున్సిపల్ ఎన్నికలు 24వ వార్డులో సిపిఐ అభ్యర్థి నూనావత్ పాండురంగ విస్తృత ప్రచారం



ఖమ్మం:(నగర నిజం బ్యూరో)ఫిబ్రవరి5 రూరల్ మండలం ఏదులాపూరం మున్సిపాలిటీ ఎన్నికల్లో 24వ వార్డు నుంచి భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) నుండి రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ నూనావత్ పాండురంగ పోటీ చేస్తున్నారు. ఈ రోజు 24వ వార్డు పరిధిలో ఇంటింటికి వెళ్లి ఓట్లు అభ్యర్థిస్తూ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అభ్యర్థి నూనావత్ పాండురంగ మాట్లాడుతూ. మూడు దశాబ్దాల పాటు ప్రభుత్వ రంగంలో పని చేసిన అనుభవం కలిగి డిప్యూటీ కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో ఖమ్మం జిల్లా రూరల్ మండలం ఏదులాపూరం మున్సిపాలిటీకి ఎన్నికలు జరగనున్నాయి ఈ ఎన్నికల్లో సిపిఐ నుండి 24వ వార్డుకు పోటి చేస్తున్నానని తెలిపారు. ప్రజల సమస్యల కోసం వార్డు ప్రజలు తరుపున మున్సిపాలిటీలో ప్రభుత్వంతో కొట్లాడి పరిష్కరిస్తానని తెలిపారు. ఉత్కంఠ భరితంగా సాగే ఏదులాపూరం మున్సిపాలిటీ ఎన్నికల్లో డబ్బు మద్యం లాంటి వాటికి ప్రలోభాలకు గురి కాకుండా ఓటర్లు మంచి వ్యక్తిని అయిన నన్ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు అజ్మీరా రాంమూర్తి నాయక్, సిపిఐ ఖమ్మం జిల్లా కౌన్సిల్ సభ్యులు బాణోతు రాంకోటీ, సిపిఐ నాయకులు లింగా రమేష్, భూక్యా నాగరాజు, అజ్మీరా హరిబాబు, మాలోతు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల మానసిక ఆరోగ్యానికి మార్గదర్శకంగా ‘పరీక్షలలో విజయానికి 18 సూత్రాలు’ పుస్తకావిష్కరణ




ఎల్బీనగర్ ఫిబ్రవరి 5 (నగర నిజం): ప్రముఖ బాల వైద్యుడు, మనోవైద్య నిపుణుడు మరియు ప్రేరణాత్మక రచయిత డా. గుండ్లూరు సురేంద్రబాబు రచించిన “పరీక్షలలో విజయానికి 18 సూత్రాలు” పుస్తకావిష్కరణ కార్యక్రమం నాంపల్లి ఎస్పీఆర్ తెలుగు విశ్వవిద్యాలయం, ఎన్టీఆర్ ఆడిటోరియంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డా. ఏనుగు నరసింహారెడ్డి (ఐఏఎస్), తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్, గ్రంథాన్ని ఆవిష్కరించి పరీక్షల సమయంలో విద్యార్థులు ఎదుర్కొనే ఒత్తిడి, ఆందోళనలను తగ్గించడంలో ఈ పుస్తకం ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. విద్యార్థుల మానసిక ఆరోగ్య పరిరక్షణకు ఇలాంటి రచనలు అవసరమని ఆయన అన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన శ్రీ అప్పాల ప్రసాద్ జీ పురాతన భారతీయ కోపింగ్ వ్యూహాలు, ఒత్తిడి నియంత్రణ పద్ధతులు, ఏకాగ్రత పెంపు మరియు భావోద్వేగ మార్పులపై చేసిన ప్రసంగం సభను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా శ్రీ ఆకెళ్ల రాఘవేంద్ర మాట్లాడుతూ, ఈ గ్రంథం విద్యార్థులకు మాత్రమే కాకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు కూడా ప్రాక్టికల్ గైడ్‌గా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. తెలంగాణ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు డా. ఎన్. వెంకటేశ్వర్లు కీలక వ్యాఖ్యలు చేస్తూ, “రచయిత ఒక వైద్యుడిగా ఎంతో శ్రమించి సరళమైన కానీ శక్తివంతమైన 18 సూత్రాలను అందించారు. ఇవి విద్యార్థులకే కాకుండా తల్లిదండ్రులకు కూడా మార్గదర్శకంగా ఉపయోగపడతాయి. 2025 ఎన్‌సీఆర్‌బీ నివేదిక ప్రకారం దేశంలో 13,000 మందికి పైగా విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్న దుస్థితిలో, ఈ పుస్తకం విద్యార్థుల్లో ధైర్యం, ఆశ మరియు కోపింగ్ నైపుణ్యాలను పెంపొందించగలదు” అని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా డా. వి. త్రివేణి, డా. పెద్దింటి అశోక్ కుమార్, డా. శ్రీభాష్యం శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు. అలాగే జీడీసీ హయత్‌నగర్ గ్రంథపాలకులు డా. దుర్గాప్రసాద్ హాజరై రచయితను అభినందించారు. కార్యక్రమానికి శ్రీమతి కె. విజయలక్ష్మి స్వాగతం పలికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## అడ్డాకుల శారద విజయాన్ని కాంక్షిస్తూ వీధిలో విస్తృత ప్రచారం

- కారు గుర్తుపై ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలంటూన్న మాజీ ఎమ్మెల్యే కందాల,



ఖమ్మం: (నగర నిజం బ్యూరో )ఫిబ్రవరి 5,ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని సీపీఎం బలపరిచిన బీఆర్ఎస్ పార్టీ 23వ వార్డు అభ్యర్థి శ్రీ అడ్డాకుల శారద విజయాన్ని కాంక్షిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించిన పాలేరు మాజీ ఎమ్మెల్యే శ్రీ కందాళ ఉపేందర్ రెడ్డికారు గుర్తుకు వోటు వేసి బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు ,సీపీఎం పార్టీ పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిందితులను కఠినంగా శిక్షించాలి..

- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



మొయినాబాద్,05 ఫిబ్రవరి (నగర నిజం): కేతిరెడ్డిపల్లి గ్రామంలోని న్యాయవాది స్వప్న ఉదాంతం రాష్ట్ర ప్రజలకు మొత్తం బాధ కలిగిందని, ఆడ బిడ్డ న్యాయవాదిగా చదివి ప్రాక్టీస్ చేసి రేపో మాపో పెళ్లి చేసుకొనె ఆడ బిడ్డను ఆస్తి తగదలతో సొంత కుటుంబ సభ్యులే హత్య చేయడం దారుణమని అన్నారు. స్వప్న హత్యను ఎవరుకూడా జీర్ణించుకోవడంలేదని తెలిపారు. పోలీసులకు పిర్యాదు చేసిన పట్టించుకోకపోవడం దారుణమని తెలిపారు. పోలీసులు చర్యలు తీసుకొని ఉంటే ఈ దారుణం జరిగేది కాదేమోనని తెలిపారు. ప్రభుత్వాని కోరుతున్న.. హైదరాబాద్ కుతవేట దూరంలో ఉన్న కేతిరెడ్డిపల్లి గ్రామంలో ఇంత దారుణం జరిగిందంటే ఎంతో గోరమని తెలిపారు. పోలీసులంటే భయం లేకుండా పోయిందని అన్నారు. హైదరాబాద్ నగరంలో దుండగులు రైఫల్ చూపించి డబ్బులు దొచ్చుకుంటునరని పేర్కొన్నారు. రాష్ట్రంలో మహిళపై రోజు రోజుకు దారుణాలు పెరుగుతూ.. ఆడ బిడ్డలకు రక్షణ లేకుండా పోతుందని అన్నారు. అడ్వకేట్ కు సంబంధించిన ఏ న్యాయవధికైన ప్రొటెక్షన్ యాక్ట్ చట్టంలో ఉంటుందని, దానిని సవరణ చేసి దాదాపూ రెండు సంవత్సరాల నుండి బిల్లు పాస్ కాకుండా అస్సెంబ్లీలో పెండింగ్లో ఉందని తెలిపారు. త్వరగా బిల్లును పాస్ చేయాలని ప్రభుత్వనికి విజ్ఞప్తి చేశారు. యువ న్యాయవాది స్వప్న హత్య కు సంబందించి రాష్ట్ర ముఖ్య మంత్రి వెంటనే స్పందించాలని అన్నారు. ఈ సంఘటనకు సంబంధించిన నేరస్తులను జైల్లో పెట్టిన వారికి కఠిన శిక్ష పడాలని అన్నారు. లాయర్లు అందరూ కోర్టులో ధర్నా చేయాలని సూచించారు. ఫస్ట్ ట్రాక్ కోర్టులో త్వరతగతిన శిక్ష పడాలని అన్నారు. మరో ఆడ బిడ్డలకు ఇలాంటి దారుణాలు జరగకుండా ఉండాలని, తెలిపారు. ఆ కుటుంబానికి గ్రామస్థులతో కలిసి అండగా ఉంటామాన్ని అన్నారు.

## కలెక్టర్, అబ్జర్వర్ సమక్షంలో పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్



నగర నిజం సంగారెడ్డి ఫిబ్రవరి 05 :– మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా పోలింగ్ సిబ్బంది రెండవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రావీణ్య, జనరల్ అబ్జర్వర్ ఉదయ్ కుమార్ సమక్షంలో గురువారం నిర్వహించారు. కలెక్టర్ ఛాంబర్ లో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజేషన్ జరిపించారు. ఈ ప్రక్రియను కలెక్టర్, అబ్జర్వర్ నిశితంగా పరిశీలించారు. ఎన్నికలు నిర్వహించాల్సి ఉన్న సంగారెడ్డి, సదాశివపేట, కోహిర్, జహీరాబాద్, నారాయణఖేడ్, ఆందోల్ – జోగిపేట్, ఇస్నాపూర్, ఇంద్రేశం, గుమ్మడిదల, గడ్డపోతారం, జిన్నారంమున్సిపాలిటీలకు సంబంధించి ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఓ.పీ.ఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ పాండు, డిఇఓ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్, సమక్షంలో పోలింగ్ సిబ్బంది, కౌంటింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్.



మెదక్ బ్యూరో: నగర నిజం: 05 ఫిబ్రవరి 2026 మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా పోలింగ్ సిబ్బంది, కౌంటింగ్ సిబ్బంది రెండవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ సమక్షంలో గురువారం నిర్వహించారు. కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజేషన్ జరిపించారు. ఈ ప్రక్రియను కలెక్టర్, నిశితంగా పరిశీలించారు. ఎన్నికలు నిర్వహించాల్సి ఉన్న మెదక్, రామాయంపేట, తూప్రాన్, నర్సాపూర్ మున్సిపాలిటీలకు సంబంధించి ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే, ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఓ.పీ.ఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, ఈడియం సందీప్, తదితరులు పాల్గొన్నారు.

# చిట్కుల్ లో కాంగ్రెస్ వినూత్న ప్రచారం.

- 4 వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి నీలం కవితకు మద్దతుగా కదిలిన మహిళలు.
- ఇందిరమ్మ చీరలు ధరించి కాంగ్రెస్ పథకాలను వివరిస్తూ ఇంటింటి ప్రచారం..



నగర నిజం ఫిబ్రవరి 05 ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలో చిట్కుల్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వినూత్న ప్రచారం నిర్వహించారు. ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలో 4 వ వార్డు పరిధిలోని లక్ష్మి నగర్ కాలనీలో కౌన్సిలర్ అభ్యర్థి నీలం కవితకు మద్దతుగా మహిళ లోకం కదిలింది. తెలంగాణ ప్రభుత్వం పంపిణీ చేసిన ఇందిరమ్మ చీరలను ధరించి మహిళలు ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరిస్తూ కాంగ్రెస్ అభ్యర్థి నీలం కవిత ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేస్తూ ప్రతి ఇంటికి సంక్షేమాన్ని అందిస్తున్నారని ప్రచారం లో వివరించారు. మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళకు ఉచిత బస్ ప్రయాణం, గృహ లక్ష్మీ పథకం ద్వారా ప్రతి పేదోడి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు అందించడంతో పాటు మహిళలకు వడ్డీ లేని ఋణాలు అందిస్తూ మహిళల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న చేయూత ను గుర్తు చేశారు. మహిళల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న తోడ్పాటును గమనించి ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో మహిళలు, కాంగ్రెస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు..

# హరీష్ రావు సభ ప్రాంగణం పరిశీలన

- ఈనెల 7న గుమ్మడిదలలో రోడ్ షో, సభ



నగర నిజం ఫిబ్రవరి 05 సంగారెడ్డి జిల్లా మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలో ఈనెల 7న మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే అన్నారం నుంచి గుమ్మడిదల వరకు రోడ్ షో నిర్వహించనున్నారు. అనంతరం సాయంత్రం 5 గంటలకు మున్సిపాలిటీ కేంద్రంలో సభ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జ్ పట్నం మాణిక్యం ఆధ్వర్యంలో పార్టీ నాయకులు సభ ప్రాంగణాన్ని పరిశీలించారు. సభ ఏర్పాట్లపై చర్చించి అవసరమైన చర్యలు తీసుకునేలా నిర్ణయించారు. రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, పార్టీ నాయకులు వెంకట్ రామ్ రెడ్డి , సందీప్ గౌడ్,సంజీవరెడ్డి, సత్తిరెడ్డి, రవీందర్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాలికల పీరియడ్స్ సమయంలో ప్యాడ్స్ ఉచితంగా అందించాలి -- రోహిణి నాయుడు




5 ఫిబ్రవరి (నగర నిజం ప్రతినిధి): ఆరోగ్య రక్షణ, శుభ్రత--పరిశుభ్రతపై ప్రభుత్వాలు మరింత చురుకుగా చర్యలు తీసుకోవాలని గర్ల్స్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు రోహిణి నాయుడు డిమాండ్ చేశారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న బాలికలకు పీరియడ్స్‌పై అవగాహన కల్పించడంతో పాటు, ప్యాడ్స్‌ను ఉచితంగా అందించే విధానం అమలు చేయాలని కోరారు. రోహిణి నాయుడు మాట్లాడుతూ, పీరియడ్స్ సమయంలో అనేక మంది విద్యార్థినులు అవగాహన లేక ఆరోగ్య సమస్యలకు గురవుతున్నారని, ఈ దశలో ఉపాధ్యాయులు స్వయంగా విద్యార్థుల ఆరోగ్యాన్ని గమనించి ప్యాడ్స్‌ను అందించాలన్నారు. సుప్రీం కోర్టు ఇప్పటికే పీరియడ్స్‌పై మార్గదర్శకాలు జారీ చేసిన నేపథ్యంలో, వాటి అమలులో ప్రభుత్వం మరియు ఉపాధ్యాయులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐఆర్టిఎస్ అధికారి జస్వంత్ దివాకర్ మాట్లాడుతూ, పీరియడ్స్ సమయంలో బీద విద్యార్థినులు ప్యాడ్స్ లేక ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం ఉచితంగా అందించే చర్యలు తీసుకోవాలని కోరారు. అంజలి మాట్లాడుతూ, రోహిణి నాయుడు నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు విద్యార్థుల్లో చైతన్యం తీసుకువస్తున్నాయని తెలిపారు. సుహాసిని మాట్లాడుతూ విద్యార్థులను అవగాహనతో చైతన్యవంతులు చేయాలని పిలుపునిచ్చారు. ఐస్టర్ ఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు షిండే సునీల్ మాట్లాడుతూ ఇప్పటివరకు 4,000 మంది విద్యార్థులకు ప్యాడ్స్ పంపిణీ చేసినట్లు తెలిపారు. డాక్టర్ పూజ మాట్లాడుతూ హార్మోన్ల ఆరోగ్యం మరియు పీరియడ్స్ హైజీన్ విషయంలో విద్యార్థుల్లో అవగాహన కల్పించడం అత్యవసరమని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మంచినీటి సదుపాయాలు, పరిశుభ్ర బాత్రూములు ఏర్పాటు చేయాలని ఆమె కోరారు. పేద విద్యార్థుల్లో ప్యాడ్స్ వినియోగంపై అవగాహన పెంచే చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందని ఈ సందర్భంగా వక్తలు అభిప్రాయపడ్డారు.

## న్యాయవాదుల భద్రత కోసం అసెంబ్లీలో చట్టం చేయాలి: ఐలాపూర్ మాణిక్ యాదవ్ డిమాండ్



నగర నిజం ఫిబ్రవరి 05 హైదరాబాద్ న్యాయవాది స్వప్న కుమారి హత్యను తీవ్రంగా ఖండిస్తూ,న్యాయవాదులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తూ హైకోర్టు వద్ద నిర్వహించిన నిరసనలో ప్రముఖ నేత ఐలాపూర్ మాణిక్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన న్యాయవాదులతో కలిసి ధర్నా చేపట్టారు. ?సమావేశాన్ని ఉద్దేశించి మాణిక్ యాదవ్ మాట్లాడుతూ.. “సమాజంలో సామాన్యులకు న్యాయం అందించే న్యాయవాదులపైనే దాడులు జరగడం దురదృష్టకరం. న్యాయం చెప్పే వారికే రక్షణ లేకపోతే ఇక సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటి?” అని ప్రశ్నించారు. స్వప్న కుమారి కుటుంబానికి న్యాయం జరిగే వరకు తమ పోరాటం ఆగదని ఆయన స్పష్టం చేశారు. ?ధర్నా సందర్భంగా ప్రభుత్వానికి పలు కీలక డిమాండ్లను వారు విన్నవించారు. న్యాయవాదుల రక్షణ కోసం వెంటనే అసెంబ్లీలో ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలి. స్వప్న కుమారి హత్య కేసులో నిందితులకు ఎట్టి పరిస్థితుల్లోనూ బెయిల్ ఇవ్వకూడదు మరియు వారిని కఠినంగా శిక్షించాలి. న్యాయవాదులపై దాడులకు పాల్పడే వారిపై తక్షణమే ‘నాన్-బైలబుల్’ కేసులు నమోదు చేసేలా నిబంధనలు రూపొందించాలి. ?ఈ కార్యక్రమంలో పలువురు న్యాయవాదులు, ప్రజా సంఘాల నేతలు పాల్గొని తమ మద్దతు తెలిపారు.

## దుంపల నాగరాజు విజయాన్ని కాంక్షిస్తూ వీధుల్లో విస్తృత ప్రచారం



**ఖమ్మం:(నగర నిజం బ్యూరో )ఫిబ్రవరి 5,ఏదులాపురం మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారం నిర్వహించిన కందాళ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఏదులాపురం మున్సిపాలిటీ 1వ వార్డులో సీపీఎం బలపరిచిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి శ్రీ దుంపల నాగరాజు కారు గుర్తుకు వోటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని పాలేరు మాజీ ఎమ్మెల్యే శ్రీ కందాళ ఉపేందర్ రెడ్డి కోరారుఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు మరియు ఎమ్మెల్సీ తాత మధుసూదన్ ,సీపీఎం పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు ,సీపీఎం పార్టీ పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ ,బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు తాళ్లూరి జీవన్ తదితరులు పాల్గొన్నారు.**

## అభివృద్ధి కొనసాగాలంటే 'కారు' గుర్తుకే ఓటు వేయాలి: మాద్రి పృథ్వీరాజ్

- ఇంద్రేశం మున్సిపాలిటీలో బీఆర్ఎస్ నాయకుల జోరుగా ప్రచారం
- ప్రజల నుంచి విశేష స్పందన.. విజయం ఖాయమని ధీమా



నగర నిజం ఫిబ్రవరి 05 పటాన్‌చెరు రాష్ట్రంలో నిరంతర సంక్షేమం, పట్టణాల సమగ్ర అభివృద్ధి కొనసాగాలంటే మున్సిపల్ ఎన్నికల్లో కారు గుర్తుకే ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని యువ నాయకులు మాద్రి పృథ్వీరాజ్ పిలుపునిచ్చారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పటాన్‌చెరు నియోజకవర్గం, ఇంద్రేశం మున్సిపాలిటీ పరిధిలో బీఆర్ఎస్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డితో కలిసి ఆయన విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా పృథ్వీరాజ్ ఇంటింటికీ తిరుగుతూ ప్రజలతో నేరుగా మమేకమయ్యారు. స్థానిక సమస్యలను అడిగి తెలుసుకుంటూనే, గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరించారు. ప్రజల అవసరాలే కేంద్రంగా పాలన సాగించిన చరిత్ర బీఆర్ఎస్‌ది అని ఆయన పేర్కొన్నారు. ప్రచార సభలో పృథ్వీరాజ్ మాట్లాడుతూ, గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ అన్ని రంగాల్లో చారిత్రాత్మక వృద్ధిని సాధించిందని కొనియాడారు. ప్రధానంగా: తాగునీరు (మిషన్ భగీరథ), పట్టణాల్లో మెరుగైన రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ  పేదల కోసం ప్రవేశపెట్టిన పలు పథకాలు ప్రతి ఇంటికి చేరువయ్యాయని స్పష్టం చేశారు. విజయం ఖాయం: అభివృద్ధి వేగం ఆగకూడదంటే కారు గుర్తుకే పట్టం కట్టాలని ఆయన ప్రజలను కోరారు. ఎన్నికల ప్రచారానికి వస్తున్న అశేష జనవాహిని, ప్రజల నుంచి లభిస్తున్న స్పందన చూస్తుంటే బీఆర్ఎస్ విజయం ఖాయమని, పార్టీ అత్యధిక స్థానాల్లో విజయకేతనం ఎగురవేస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జగిత్యాల్ నియోజకవర్గ స్థాయి సీఎం కప్ పోటీలలో రాయికల్ టీం విద్యార్థులు కబడ్డీ పోటీలో ప్రతిభ



**రాయికల్ ఫిబ్రవరి 05 (నగర నిజం) జగిత్యాల నియోజకవర్గ స్థాయి సీఎం కప్ పోటీల్లో రాయికల్ పట్టణానికి చెందిన వివేకవర్ధిని హై స్కూల్ విద్యార్థులు మరియు గ్రీన్ వుడ్ స్కూల్ విద్యార్థులు కలిసి రాయికల్ టీం గా ఏర్పడి , జగిత్యాల్ నియోజకవర్గం స్థాయి సీఎం కప్ కబడ్డీ పోటీలలో రాయికల్ టీం రెండో స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల ల కరస్పాండెంట్లు రాయికల్ టీం ను అభినందించారు.**

## నో అనేది నా డిక్షనరీ లో లేదు.. మీరు కోరుకున్న పనులు పూర్తి చేస్తా

- గొంది దివ్య,లాజిశెట్టి రమ్య ఇద్దరిని గెలిపించండి
- మూడుచింతలపల్లి మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో ఎంపీ ఈటల రాజేందర్



హైదరాబాద్ (మేడ్చల్) ఫిబ్రవరి 5 (నగరనిజం  న్యూస్ ); నో అనేది నా డిక్షనరీ లో లేదు.. మీరు కోరుకున్న పనులు పూర్తి చేస్తానని, గొంది దివ్య,లాజిశెట్టి రమ్య ఇద్దరిని గెలిపించాలని ఎంపీ ఈటల రాజేందర్ హామీ ఇచ్చారు. మూడుచింతలపల్లి మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో ఎంపీ ఈటల రాజేందర్ ముడుచింతలపల్లి మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా లక్ష్మాపూర్ లో ప్రచారం  నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొత్తం ఓట్లు వేస్తాం కానీ రెండు పనులు చేయాలంటున్నారు. ఒకటి బండలమీద కట్టుకున్న ఇళ్ళకు టయిటల్స్ కట్టించమంటున్నారు. రెండు రిజర్వ్ ఫారెస్ట్ లో ఉన్న మల్లన్న గుడికి పొయ్యే దారి ఇప్పించాలని అడుగుతున్నారు. ఖచ్చితంగా మల్లన్నను చెరనుండి విడిపిస్తా. పండుగ జరుపుకోవడానికి అనుమతి ఇప్పిస్తా. చట్టాలు చేసేది దేవుడు కాదు. చట్టాని మార్చే శక్తి మనకే ఉంటుంది. ఈ ఊరిని సీఎం దత్తత తీసుకున్నారు.  మరి ఎందుకు ఇక్కడ భూములకు హక్కులు ఇప్పించలేక పోతున్నావు మిస్టర్ రేవంత్ రెడ్డి. ఈ ఊరికి సర్వే నంబర్స్ వచ్చే వరకు అండగా ఉంటామని హామీ ఇస్తున్నాం. నో అనేది నా డిక్షనరీ లో లేదు. నేను మొదటి సారి ఎమ్మెల్యే అయినప్పుడు నాలుగు వందల ఓట్లు ఉన్న ఊరికి రెండు కోట్లు పెట్టి బ్రిడ్జి వేయించిన. హుజురాబాద్ లో అలాంటివి 22 బ్రిడ్జులు కట్టించిన. పెన్షన్లు ఎవరి ఇంట్లోనుండి ఇవ్వడం లేదు. పెన్షన్ కు 12 వేల కోట్ల రూపాయలు అయితే..మనం తాగి మందుకు కట్టే పన్ను 50 వేల కోట్లు. పెన్షన్లు పెంచి, కొత్తవి ఇచ్చి ఓటు అడగాలని లక్ష్మాపూర్ నుండి రేవంత్రి రెడ్డి ని డిమాండ్ చేస్తున్నా. నేను సేవకుణ్ణి అంటారు నరేంద్ర మోడీ . ఇక్కడే వాక్సిన్ తయారు చేయించి దేశానికి అందించారు మన ప్రధాని నరేంద్ర మోదీ. మల్లారెడ్డి డబ్బును నమ్ముకున్నాడు నేను మిమ్మల్ని నమ్ముకున్నాను. ఎవరన్న డబ్బులు ఇస్తే తీసుకోండి.. ప్రమాణం చేయమంటే చేయండి. ముందు ధర్మానికి ఓటు  వేస్తా ప్రమాణం చేసుకోండి. తరువాత వాళ్లు ఏం చెప్తే అది ప్రమాణం చేయండి. ఫస్ట్ చేసింది చెల్లుతుంది తప్ప రెండోది కాదు. మావాళ్లకు పైసలు లేవు కావొచ్చు కానీ మీకు పని చేస్తారు అని హామీ ఇస్తున్ననన్నారు.

## మాదక ద్రవ్యాల ప్రభావం వల్ల నాశనం అవుతున్న యువత భవిష్యత్తు

- మాదక ద్రవ్యాలపై అవగాహన సదస్సులో విజయ మోహన్ రావు




ఏలూరు ఫిబ్రవరి 5 (నగరనిజం  న్యూస్ );నేటి బాలలే రేపటి పౌరులని, సమాజాన్ని సక్రమంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత బాల బాలికలదేనని ఇంటర్నేషనల్ నింబుల్ హ్యూమన్ రైట్స్ డి.జి.సి.ఇ.ఓ. ఛ చైర్మన్ డాక్టర్ సి.హెచ్. విజయ మోహన్ రావు పేర్కొన్నారు. గురువారం ఏలూరు జిల్లా, కుక్కునూరు మండలం, నేషనల్ నింబుల్ హ్యూమన్ రైట్స్ ఏలూరు జిల్లా ఆధ్వర్యంలో కుకునూరు మండలంలోని ఎస్టీ బాలికల ఆశ్రమ పాఠశాల, చీరవల్లి జెడ్పీ హై స్కూల్, రాజీవ్ నగర్ జెడ్పీ హై స్కూల్‌లలో "సే నో టు డ్రగ్స్ -- సే నో టు కరప్షన్" అనే అంశాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయ మోహన్ రావు మాట్లాడుతూ, మాదక ద్రవ్యాల ప్రభావం వల్ల యువత భవిష్యత్తు నాశనం అవుతుందని, చిన్న వయసు నుంచే విద్యార్థులకు సరైన అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఇలాంటి కార్యక్రమాలకు జిల్లాలోని అన్ని ప్రాంతాల ప్రజలు, విద్యావంతులు, యువకులు మరియు సంబంధిత శాఖల అధికారులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఏలూరు జిల్లా అధ్యక్షుడు వసంత కుమార్ మాట్లాడుతూ, బాల్యం నుంచే విద్యార్థులు డ్రగ్స్ మరియు అవినీతిపై అవగాహన కలిగి ఉండాలనే ఉద్దేశంతో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఏలూరు జిల్లా జనరల్ సెక్రటరీ సుధాకర్ మాట్లాడుతూ, డ్రగ్స్‌కు అలవాటు పడితే కలిగే దుష్ప్రభావాలు, ఆరోగ్య సమస్యలు మరియు సామాజిక నష్టాల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా కోఆర్డినేటర్ బయ్యని నాగేశ్వరరావు, జిల్లా చీఫ్ అడ్వైజర్ మంత్రి గోపాలకృష్ణ, జిల్లా వైస్ ప్రెసిడెంట్ బుడుగుల తరుణ్, మునగాల సాయి, కీసరి సాంబశివరావు, రాజీవ్ నగర్ జెడ్పీ హై స్కూల్ హెడ్‌మాస్టర్, కుకునూరు బాలికల ఆశ్రమ పాఠశాల హెడ్‌మాస్టర్ మంగమ్మ, చీరవల్లి హై స్కూల్ హెడ్‌మాస్టర్ రాధతో పాటు పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లు అడ్డుకున్న నేతకు బిఆర్ఎస్ టికెట్ ఇవ్వడం ఏమిటి?

- మాధవరెడ్డిని చేర్చుకుని బిఆర్ఎస్ బీసీలకు ద్రోహం తలపెట్టింది
- బీసీ రిజర్వేషన్లను అడ్డుకున్న మాధవరెడ్డికి బిఆర్ఎస్ బి ఫాం ఎట్లా ఇస్తది?
- మాధవరెడ్డి పక్షమొ, బీసీల పక్షమొ బిఆర్ఎస్ పార్టీ తేల్చుకోవాలి
- 48 గంటల్లో టిఆర్ఎస్ పార్టీ వివరణ ఇవ్వకపోతే రాష్ట్రవ్యాప్తంగా టిఆర్ఎస్ కార్యాలయల ముందు ధర్నాలు నిర్వహిస్తాం
- బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ హెచ్చరిక




హైదరాబాద్ ఫిబ్రవరి 5 (నగరనిజం  న్యూస్ );బీసీ సమాజం సుదీర్ఘకాలంగా పోరాడి సాధించుకున్న 42 శాతం బీసీ రిజర్వేషన్లను అమలు జరగకుండా నిలువునా  అడ్డుకున్న రెడ్డి జాగృతి నాయకుడు బుట్టెంగారి మాధవరెడ్డి మొన్నటితో ముసుకు తొలగిందని, బీసీ రిజర్వేషన్లను అడ్డుకున్నందుకు ప్రతిఫలంగా టిఆర్ఎస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గం మూడు చింతల పల్లి మున్సిపాలిటీ పరిధిలోని కేశవాపూర్ పదవ వార్డు కౌన్సిలర్ గా టిఆర్ఎస్ పార్టీ టికెట్ ఇచ్చిందని బీసీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. గురువారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో బీసీ కుల సంఘాల జేఏసీ  చైర్మన్ కుందారం గణేష్ చారి అధ్యక్షతన ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి చట్టం తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్ల అమలు కోసం జీవో నెంబర్ తొమ్మిది విడుదల చేసిందని, ఈ జీవో తో బీసీల కు 42 శాతం సర్పంచులు కౌన్సిలర్లు కార్పొరేటర్లు మున్సిపల్ చైర్మన్లు ఎంపీటీసీలు జడ్పీటీసీలు జిల్లా పరిషత్ చైర్మన్ స్థానాలు దక్కుతవాయని రాష్ట్రవ్యాప్తంగా బీసీలు ఎంతో సంబరపడ్డారని కానీ బీసీల ఆశలను అడియాసలు చేస్తూ బీసీ రిజర్వేషన్ల వ్యతిరేకి రెడ్డి జాగృతికి చెందిన బుట్టెం గారి మాధవరెడ్డి అనే వ్యక్తి రాత్రికి రాత్రి హైకోర్టు సుప్రీంకోర్టుల ద్వారా బీసీ రిజర్వేషన్లు అడ్డుకొని 42 శాతం రిజర్వేషన్ల జీవోను రద్దు చేయించారని అని తెలిపారు .60 శాతం జనాభా ఉన్న బీసీల నోట్లో మట్టి కొట్టి తినే కంచంలో మన్ను పోసిన మాధవరెడ్డి వెనుక ఏ శక్తి ఉందో తేలాలని రాష్ట్రవ్యాప్తంగా బీసీ సమాజం రోడ్లెక్కిందని చివరికి రాష్ట్ర బందు జరిపి ఉద్యమాన్ని ఉధృతం చేసిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఇలాంటి సందర్భంలో బుట్టం గారి మాధవరెడ్డి ముసుగు తొలగిందని కేసీఆర్ కేటీఆర్ హరీష్ రావు ఆదేశాలతో మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి మాధవరెడ్డికి గులాబీ కండువా కప్పి బీసీ రిజర్వేషన్లు అడ్డుకున్నందుకు బహుమానంగా టిఆర్ఎస్ పార్టీ తరపున కౌన్సిలర్ గా పోటీ చేయడానికి బి ఫామ్ ఇచ్చారని ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్ గౌడ్ మీడియాకు ఆధారాలు చూపించారు . అనతరం బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి మాట్లాడుతూ  ఇన్ని రోజులు తాము బీసీ రిజర్వేషన్లకు మద్దతు అంటూ నమ్మబలికిన టిఆర్ఎస్ బీసీల ద్రోహిని తమ పార్టీలోకి చేర్చుకుని బీసీ సమాజానికి తాము బీసీలకు వ్యతిరేకం అని సందేశం ఇచ్చిందని టిఆర్ఎస్ పెద్దలు కేసీఆర్ కేటీఆర్ హరీష్ రావులకు తెలవకుండా బుట్టెం గారి మాధవరెడ్డిని మాజీ మంత్రి మల్లారెడ్డి గులాబీ కండువా కప్పడని, ఒకవేళ వారికి తెలవకుండా పార్టీలోకి చేర్చుకుంటే బీసీలపై ఏమాత్రం టిఆర్ఎస్  చిత్తశుద్ధి ఉన్న మాధవరెడ్డిని 48 గంటల్లోగా ఆ పార్టీ నుండి బహిష్కరించాలని లేదంటే బీసీ రిజర్వేషన్లను మాధవరెడ్డి ద్వారా అడ్డుకున్నది టిఆర్ఎస్ పార్టీని నేనని దమ్ముంటే బహిరంగంగా వెల్లడించాలని ఆయన సవాల్ విసిరారు .  మాధవరెడ్డి గులాబీ పార్టీలో చేరిక, టికెట్ కేటాయింపు పై కేసీఆర్ కేటీఆర్ లు 48 గంటల్లోగా స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న టిఆర్ఎస్ కార్యాలయం ముందు ధర్నాలు చేపడతామని బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు తాటికొండ విక్రమ్ గౌడ్ బీసీ జేఏసీ కో చైర్మన్ దిటి మల్లయ్య, బీసీ మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు బి మని మంజరి సాగర్, బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్, బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యనిర్వా గారు అధ్యక్షులు శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి అనిల్ కుమార్ కోఆర్డినేటర్ గజ్జల సత్యరాజ్ గౌడ్, సంధ్యారాణి, పాలకూరి కిరణ్, సందీప్ ముదిరాజ్, ఇంద్రం రజక, శ్రీనివాస్ గౌడ్, కొప్పుల చందు, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల రాష్ట్రంగా మారిన  ధనిక తెలంగాణ

- బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు



హైదరాబాద్ ఫిబ్రవరి 5 (నగరనిజం  న్యూ స్);: ధనిక తెలంగాణ అప్పుల రాష్ట్రంగా మారిందని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు తెలిపారు. బిఆర్ఎస్ ఎన్ని స్కామ్ లు చేసిందో తెలంగాణ అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ను అడిగితే చాలు అని అన్నారు. 'సేవ్ తెలంగాణ-ఓట్ ఫర్ బిజెపి' అనే నినాదంతో పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. 'సేవ్ తెలంగాణ' పేరుతో పాటను విడుదల చేశారు. ఈ సందర్భంగా బిజెపి కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ స్కాముల గురించి మంత్రులను అడిగాలని అన్నారు. ప్రజల ధనాన్ని కాంగ్రెస్ పాలకులు దోచుకుంటున్నారని, మున్సిపాల్టీలపై రూ.3,600 కోట్ల అప్పు ఉందని విమర్శించారు. తెలంగాణలో ట్యాక్స్ టెర్రరిజం రాజ్యం ఏలుతోందని, ఫ్రీ బస్సు అని చెప్పి.. డొక్కు బస్సులు పెడుతున్నారని మండిపడ్డారు. రెండేళ్లలోనే రూ.80 వేల కోట్లు అప్పు చేశారని రామచందర్ రావు పేర్కొన్నారు.

## సంక్షేమ పథకాలే కాంగ్రెస్ విజయానికి పునాది

- కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలి
- కేశంపేట్ మండల మాజీ జెడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి
- పలు వార్డుల్లో జోరుగా కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం



రంగారెడ్డి జిల్లా, ఫిబ్రవరి 5 ( నగరనిజం ) : సంక్షేమ పథకాలే కాంగ్రెస్ విజయానికి పునాదిగా నిలుస్తాయని కేశంపేట్ మాజీ జెడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి అన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపల్ వార్డులో కాంగ్రెస్ పార్టీ 2వ వార్డు అభ్యర్థి బచ్చల నరేష్, 18వ వార్డు అభ్యర్థి జమాల్ పూర్ సంతోషి భాయి గెలుపే లక్ష్యంగా జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని అన్నారు. రెండు సంవత్సరాల వ్యవధిలో అనేక సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. బీఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. ఇందిరమ్మ రాజ్యంలోనే పేదలకు మేలు చేకూరుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షానే నిలుస్తుందని చెప్పారు. ప్రజల విశ్వాసమే తమకు అసలైన బలమని స్పష్టం చేశారు. హస్తం గుర్తుకు ఓటు వేసి నరేష్, సంతోషి భాయి లను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను ఆమె అభ్యర్థించారు. కాలనీల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు అనసూయమ్మ, మహిళా కాంగ్రెస్ నాయకురాలు రజిత, మాజీ సర్పంచ్ శివయ్య, కాలనీ వాసులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్ మున్సిపల్ పలు వార్డుల్లో ప్రచారం నిర్వహించిన ఏమ్మెల్యే రాజు గోపాల్ రెడ్డి



చౌటుప్పల్ ఫిబ్రవరి 5 (నగర నిజం) :చౌటుప్పల్ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా పలు వార్డుల్లో మునుగోడు శాసనసభ్యులు రాజగోపాల్ రెడ్డి  ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చౌటుప్పల్ మున్సిపల్ అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమని ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో  రేప రమ్య రాజు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య,మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు,మాజీ జెడ్పిటిసి చిలుకూరు ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇన్చార్జి పబ్బు రాజు గౌడ్,  వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బోయ దేవేందర్,  పదో వార్డు నాయకులు ముత్యాల ప్రభాకర్ రెడ్డి,పల్చం సత్యం, పల్చం శీను,మహమ్మద్ చాంద్ పాషా,చింతల మహేందర్,ఎండి హాజీజ్,ఏ శంకర్, పోలోజు శ్రీనివాసచారి,ఎరుకల సాయి గౌడ్,దీప నరేష్, కానుగు మధు, ఎండి సమీర్, భరత్, మెరుగు ప్రవీణ్,ఎక్కల దేవి హరీష్,ఎండి ఆజం, రాచకొండ బన్నీ, దీప సిద్ధార్థ,కైరం కొండ శ్రీనివాస్, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

నగరనిజం

6 శుక్రవారం,ఫిబ్రవరి,2026

## ఇంటింటి ప్రచారం లో పాల్గొన్న బి ఆర్ ఎస్ నాయకులు



చౌటుప్పల్ ఫిబ్రవరి 5 (నగర నిజం) :చౌటుప్పల్ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా 20వ వార్డులో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి అత్తర్ పాషా ను గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం చింతల వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. చింతల వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి గెలిచిన తర్వాత సంక్షేమ పథకాలు తుంగలో తొక్కింది అని అన్నారు మళ్ళీ ఆ పార్టీకి ఓటు వేయొద్దని మున్సిపల్ ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థులని గెలిపించాలని కోరారు తర్వాత రాష్ట్రంలోవచ్చే ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వం అని అన్నారు 20 వ వార్డులో అత్తర్ పాషా ని గెలిపించాలని ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గిర్కాటి నిరంజన్ గౌడ్, చౌటుప్పల పట్టణ అధ్యక్షులు బొమ్మిరెడ్డి వెంకటరెడ్డి, పెద్దింటి బుచ్చిరెడ్డి,మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు సురివి మల్లేష్ గౌడ్, మాజీ కౌన్సిలర్ గోపనగోని లక్ష్మణ్ గౌడ్,ఖయ్యూం, రాము మున్నేరు,జమాల్,మునిర్ తదితరులు పాల్గొన్నారు.

## 25వ వార్డులో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం ముమ్మరం

- **మీ అమూల్యమైన ఓటును బిఆర్ఎస్ అభ్యర్థి నసీరాబాను అజాజ్ కు వేసి గెలిపించగలరని ఓటర్లకు విజ్ఞప్తి**



తాండూర్ ఫిబ్రవరి 5 ::తాండూర్ మున్సిపల్ ఎన్నికల ప్రచార పర్వం ఊపందుకుంది. ఈ క్రమంలో బీఆర్ఎస్ పార్టీ 25వ వార్డు కౌన్సిలర్ నసీరాబాను అజాజ్ తన వార్డులో ఎన్నికల ప్రచారాన్ని వేగవంతం చేశారు. గురువారం నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా నషీరాబాను అజాజ్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలులో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. సంక్షేమ పథకాల నిలిపివేతపై ప్రజల్లో నెలకొన్న వ్యతిరేకత తమకు అనుకూలంగా మారుతుందని ధీమా వ్యక్తం చేశారు. 25వ వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్ నసీరాబాను అజాజ్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అభ్యర్థి నసీరాబాను అజాజ్ మాట్లాడుతూ వార్డులో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని తెలిపారు. వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని, ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం శ్రమిస్తానని హామీ ఇచ్చారు. ఈ నెల 11న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని పార్టీ జెండాలు, నినాదాలతో వార్డంతా హోరెత్తించారు.

## మహిళా న్యాయవాది దారుణ హత్యను ఖండిస్తున్నాం

- **స్వప్న కుటుంబాన్ని ప్రభుత్వమే అన్ని విధాలా ఆదుకోవాలి**
- **ఇబ్రహీంపట్నం బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ కుమార్**



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 5 ( నగరనిజం ) : చేవెళ్ల కోర్టు బార్ అసోసియేషన్ కు చెందిన యువ మహిళా న్యాయవాది స్వప్నను రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలంలో అత్యంత పాశవికంగా, అమానుషంగా హతమార్చడాన్ని ఇబ్రహీంపట్నం బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ కుమార్ గురువారం తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... న్యాయవ్యవస్థకు అంకితభావంతో సేవలందిస్తున్న ఒక మహిళా న్యాయవాదిపై ఈ విధమైన హింస జరగడం అత్యంత బాధాకరం అన్నారు. ఇది నాగరిక సమాజాన్ని తలదించుకునేలా చేస్తోందన్నారు. దీన్ని కేవలం ఒక వ్యక్తిపై జరిగిన దాడి మాత్రమే కాకుండా, సమస్త న్యాయవాద వృత్తిపై జరిగిన దాడిగా భావిస్తున్నదన్నారు. స్వప్న మృతికి సంతాపం తెలియజేస్తూ వారి కుటుంబానికి సానుభూతిని తెలియజేస్తుందన్నారు. న్యాయవాదులకే భద్రత లేకపోతే న్యాయవ్యవస్థ ప్రజాస్వామ్యం రెండూ ప్రమాదంలో పడతాయన్నారు. నిందితులందరినీ తక్షణమే గుర్తించి, కఠిన చర్యలు తీసుకోవాలని డీజీపీని డిమాండ్ చేశారు. ఈ కేసును ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారించి దోషులకు కఠినమైన శిక్ష పడేలా చూడాలన్నారు. 'న్యాయవాదుల రక్షణ చట్టాన్ని' తక్షణమే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆమోదించి అమలు చేయాలని కోరారు. స్వప్న కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుని న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.

## అవకాశం కల్పించండి.. అభివృద్ధి చేస్తా..

- **ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న**
- **25వ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి మధుబాల భీమ్ శంకర్‌లి**



తాండూర్:వికారాబాద్ జిల్లా తాండూర్ మున్సిపల్ పరిధిలో 25వ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి మధుబాల భీమ్ శంకర్ చేతి గుర్తుకు ప్రచారాన్ని వేగవంతం చేశారు. గురువారం ఇంటింటి ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ మాజీ కౌన్సిలర్ ప్రభాకర్ గౌడ్, తదితర కాంగ్రెస్ శ్రేణులు మద్దతు తెలిపారు. చేతి గుర్తుకు ఓటు వేసి తన ను గెలిపించాలని 25వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మధుబాల భీమ్ శంకర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజలకు అందుబాటులో ఉండి.. ప్రజా సమస్యలను పరిష్కారం చేస్తానని స్పష్టం చేశారు. కార్యక్రమంలో వార్డ్ ప్రజలు, కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

## రేషన్ దుకాణాల వద్ద పేదల బియ్యం దోపిడీ అడ్డుకట్ట వేయాలి

- **రేషన్ డీలర్ల అండతో దళారుల బహిరంగ వ్యాపారం !**



వనపర్తి జిల్లా: నగర నిజం ఫిబ్రవరి 5 (ప్రతినిధి ఎర్రమన్న బాలరాజు) వనపర్తి జిల్లా పెద్దమందడి మండలంలోని పలు గ్రామాలలో రేషన్ దుకాణాల వద్ద పేదలకు ప్రభుత్వం అందిస్తున్న బియ్యం పక్కదారి పడుతున్నాయన్న ఆరోపణలు తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. రేషన్ డీలర్ల అండదండలతో దళారులు రేషన్ దుకాణాల సమీపంలోనే బహిరంగంగా వ్యాపారం సాగిస్తున్నారని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. రేషన్ బియ్యం తీసుకునేందుకు వచ్చే లబ్ధిదారులను లక్ష్యంగా చేసుకుని దళారులు మాయమాటలు చెబుతూ అక్కడికక్కడే బియ్యం విక్రయించేలా ప్రలోభాలకు గురి చేస్తున్నారని సమాచారం. ఇంటికి తీసుకెళ్లి ఏం లాభం? , ఇప్పుడే నగదు ఇస్తాం అంటూ పేదల అవసరాలను ఆసరాగా చేసుకుని తక్కువ ధరలకు బియ్యం కొనుగోలు చేస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ వ్యవహారం రేషన్ దుకాణాల దగ్గరే జరగడం డీలర్ల పాత్రపై అనుమానాలు పెంచుతోంది. ప్రభుత్వం పేదల కోసం సరఫరా చేస్తున్న బియ్యం ఈ విధంగా అక్రమంగా బయటకు వెళ్లిపోతుండటం వల్ల నిజమైన లబ్ధిదారులకు తీవ్ర నష్టం జరుగుతోందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అక్రమ రేషన్ బియ్యం వ్యాపారంపై వెంటనే సమగ్ర విచారణ చేపట్టాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ అంశాన్ని స్థానిక పెద్దమందడి ఎమ్మార్వో పాండు నాయక్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించారు. రేషన్ డీలర్లు ఎవరైనా దళారులను ప్రోత్సహించి అక్రమ వ్యాపారాలు చేస్తే వారిపై కఠిన చర్యలు తప్పవు. ఫిర్యాదులు అందితే వెంటనే విచారణ చేపడతాం అని ఎమ్మార్వో స్పష్టం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి, పెద్దమందడి మండలంలో పేదల బియ్యం దోపిడీకి అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.

## 5వ వార్డులో జోరందుకున్న బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం

- **మీ అమూల్యమైన ఓటును బిఆర్ఎస్ అభ్యర్థి ఇర్ఫానా బేగం అబ్దుల్ రజాక్ కు వేసి గెలిపించగలరని ఓటర్లకు విజ్ఞప్తి**



తాండూర్ ఫిబ్రవరి 5 ::తాండూర్ మున్సిపల్ ఎన్నికల ప్రచార పర్వం ఊపందుకుంది. ఈ క్రమంలో బీఆర్ఎస్ పార్టీ 5వ వార్డు కౌన్సిలర్ ఇర్ఫానా బేగం అబ్దుల్ రజాక్ తన వార్డులో ఎన్నికల ప్రచారాన్ని వేగవంతం చేశారు. గురువారం నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఇర్ఫానా బేగం అబ్దుల్ రజాక్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలులో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. సంక్షేమ పథకాల నిలిపివేతపై ప్రజల్లో నెలకొన్న వ్యతిరేకత తమకు అనుకూలంగా మారుతుందని ధీమా వ్యక్తం చేశారు. 5వ వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్ ఇర్ఫానా బేగం అబ్దుల్ రజాక్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అభ్యర్థి ఇర్ఫానా బేగం అబ్దుల్ రజాక్ మాట్లాడుతూ వార్డులో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని తెలిపారు. వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని, ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం శ్రమిస్తానని హామీ ఇచ్చారు. ఈ నెల 11న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని పార్టీ జెండాలు, నినాదాలతో వార్డంతా హోరెత్తించారు.

## ఎఐఎంఐఎం పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన బహద్దూర్ పుర్ ఎమ్మెల్యే మోబిన్ సహాబ్

- **ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న**
- **ఎమ్మెల్యే మోబిన్ సహాబ్, ఎం ఐఎం అధ్యక్షులు హాది షాహేరి, 19వ వార్డ్ ఎంఐఎం అభ్యర్థి నీరటి విజయలక్ష్మిలి**



తాండూర్: వికారాబాద్ జిల్లా తాండూర్ మున్సిపల్ పరిధిలో 19వ వార్డ్ ఎంఐఎం అభ్యర్థి నీరటి విజయలక్ష్మి పతంగి (కైట్) గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని..ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే మోబిన్ సహాబ్, ఎంఐఎం అధ్యక్షులు హాది షాహేరి, పలువురు కార్పొరేటర్లు. ఈ సందర్భంగా పంతొమ్మిది (19) వార్డ్ లో ఎం ఐ ఎం పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం ఇంటింటికి తిరుగుతూ జోరుగా ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా 19వార్డ్ కాలనిలోఅభ్యర్థి నీరటి విజయలక్ష్మి, పతంగి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ముక్తర్, నబిషాబేర్, కార్పొరేటర్లు, నీరటి హను మంతు, వార్డ్ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## చేయికి బాయి బాయి.. కారు కు జై..

- **తాండూరు పట్టణంలో కారు పార్టీ వైపు ఆకర్షితులవుతున్న యువత**
- **పైలెట్ రోహిత్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్న యువకులు..**



తాండూర్ ఫిబ్రవరి 5::తాండూరు మున్సిపల్ పరిధిలోని చేయికి బాయి బాయి చెప్పి.. కారు కు జై కొడుతున్నారు. యువకులు బీఆర్ఎస్ పార్టీకిఆకర్షితులై పైలెట్ రోహిత్ రెడ్డి గారి సమక్షంలో గులాబీ కండువా కప్పుకుంటున్నారు. ఈరోజు 3 వ వార్డుకు చెందిన శ్రీహరి తన మిత్రులతో పాటు 6 వార్డుకు చెందిన మహేష్ పలువురు యువకులతో కలిసి పైలెట్ రోహిత్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. . బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు.

## వనపర్తి పట్టణ ప్రజలు అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని ఆలోచించి ఓటు వేయాలి

- **ఉమ్మడి పాలమూరు జిల్లా వనపర్తి మున్సిపాల్ 33 వాడ్లు గెలుపొంది సీఎం రేవంత్ రెడ్డికి బహుమతిగా ఇచ్చే విధంగా వనపర్తి పట్టణంలో సుడిగాలి ఇంటింటి ప్రచారంల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మేఘారెడ్డి**





వనపర్తి జిల్లా: నగర నిజం ఫిబ్రవరి 5 (ప్రతినిధి ఎర్రమన్న బాలరాజు) వనపర్తి మునిసిపల్ ఎన్నికల నేపథ్యంలో గురువారం నాడు పలు వార్డులలో గెలుపే లక్ష్యంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే మెగా రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని వనపర్తి తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు మున్సిపల్ ఎన్నికల సందర్భంగా పట్టణంలోని 12వ వార్డు రాజనగరంలో, వనపర్తి పట్టణంలోని 11వ వార్డులో ఇంటింటి ప్రచారం చేపట్టారు రాజనగరం 12వ వార్డు అభ్యర్థి అయిన నక్క రాణి రాజు ని, 11వ వార్డు అభ్యర్థి అయిన తులసి తిరుపతయాదవ్ ని గెలిపించాలని కోరుతూ ఆయన ఇంటింటి ప్రచారం చేపట్టారు ఎన్నికల ప్రచారానికి ఆయా వార్డుల్లోకి వెళ్లిన ఎమ్మెల్యే కి కౌన్సిలర్ గా పోటీలో ఉన్న అభ్యర్థులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు డప్పు వాయిద్యాలతో, మంగళహారతులతో, కుంకుమ తిలకం దిద్ది, పూల వర్షం కురిపిస్తూ ఘనంగా స్వాగతం పలికారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.ప్రస్తుతం మూడు సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీనే అధికారంలో ఉంటుందని, రానున్న మరో 5 సంవత్సరాలు కలుపుకొని మొత్తం 8 సంవత్సరాల కాలం కాంగ్రెస్ పార్టీని అధికారంలో ఉంటుందని అధికార పార్టీకి ఓటేస్తేనే వాడ వాడన అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రతి ఒక్కరు హస్తం గుర్తుపై ఓటేసి పోటీలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు వనపర్తి లో ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ నుంచి నేనున్నానని రాష్ట్ర ముఖ్యమంత్రిగా మాన్యశ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి ఉన్నారని మన ఎంపీగా డా: మల్లురవి ఉన్నారని కౌన్సిలర్లుగా కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఉంటేనే పట్టణాల్లో వేగవంతంగా అభివృద్ధి సాధ్యమవుతుందని ఇతర పార్టీల అభ్యర్థులకు ఓటేసిన ఎలాంటి ఉపయోగం ఉండదని ప్రజలు దీనిని గమనించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు పది సంవత్సరాల బి ఆర్ ఎస్ పాలనలో వార్డులలో ఎలాంటి అభివృద్ధి పనులు జరగలేదని, కేవలం కమిషన్లు దండుకోవడం కోసం చెరువు కట్టల మరమ్మత్తు చేపట్టి ప్రజాధనాన్ని దోచుకున్నారని ఆయన విమర్శించారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక కేవలం రెండు సంవత్సరాలలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టిందన్నారు 33 వార్డులల్లో కేవలం మౌలిక సదుపాయాల కోసం దాదాపు 100 కోట్ల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణం, డ్రైనేజీల నిర్మాణం, కాలనీలలో విద్యుద్దీకరణ, హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు వనపర్తి పట్టణంలోని 33 వార్డులలో పోటీ చేసిన కాంగ్రెస్ అభ్యర్థులందరూ విజయం సాధిస్తారని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఇందుకు సహకరించగలరని ఆయన సూచించారు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు యువకులు పార్టీ పెద్దలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

## అధికార పార్టీకి ఓటేయ్యండి అభివృద్ధిలో భాగస్వామ్యం అవ్వండి-

• ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



తాండూర్ ఫిబ్రవరి 5::తాండూర్ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా పట్టణంలోని వార్డ్ నెంబర్ -30, 23 కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు మీహరాజ్ బేగం మరియు దొరశెట్టి సత్యమూర్తి కి మద్దతుగా ముఖ్యనాయకుల సమావేశంకు హాజరైన తాండూర్ శాసనసభ్యులు బుయ్యని మనోహర్ రెడ్డి గారు, ఈ సందర్భంగా రెండేళ్ల కాలంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆశ్వీదించాలనీ,కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మున్సిపల్ చైర్మన్ గా ఉంటే తాండూర్ మరింతగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వార్డు అభివృద్ధి బిఆర్ఎస్ తోనే సాధ్యం

• 24వ వార్డు బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి కొట్రిక నాగలక్ష్మి



తాండూర్:వార్డు అభివృద్ధి భారత్ రాష్ట్ర సమితి (బి ఆర్ ఎస్ ) పార్టీతోనే సాధ్యం అని వికారాబాద్ జిల్లా తాండూర్ మున్సిపల్ పరిధి 24వ వార్డు బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి కొట్రిక నాగలక్ష్మి పేర్కొన్నారు. ఈ సందర్భంగాకారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ.. ఇంటింటి ప్రచారం నిర్వహించారు. స్థానిక బి ఆర్ ఎస్ నాయకులతో కలిసి కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను కోరారు. వార్డుప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కారం చేస్తానని స్పష్టం చేశారు.తనకు ఒకసారి అవకాశం కల్పించాలని ఓటర్లకు 24వ వార్డు బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి కొట్రిక నాగలక్ష్మి విన్నవించారు. కార్యక్రమంలో వార్డ్ కు చెందిన పెద్దలు, ప్రజలు బి ఆర్ ఎస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## 26వ వార్డు అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా గడప గడప ప్రచారంలో కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి ఎన్. వైశాలి రాజుగౌడ్



తాండూర్ ఫిబ్రవరి 526వ వార్డులో కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి ఎన్. వైశాలి రాజుగౌడ్ ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు.వార్డ్ కి చెందిన కాంగ్రెస్ నాయకులతో కలిసి.. వార్డులో గడప గడపకు వెళ్లి ఓటర్లకు ఓటు వేయాలని అభ్యర్థించారు. వార్డ్ ప్రజలు చేతి గుర్తుకి ఓటు వేసి తనను గెలిపించాలని ఇంటింటికి వెళ్లి ఓటర్లను కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి ఎన్. వైశాలి రాజుగౌడ్ విజ్ఞప్తి చేశారు. వార్డు సమస్యల పరిష్కా రానికి ఎల్లవేళలా అందుబా టులో ఉండి కృషి చేస్తానని ఓటర్లకు హామీ ఇచ్చారు. సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అని అన్నారు. వార్డులో ఏ సమస్య ఉన్నా తప్పకుండా పరిష్కరి స్తామని కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి ఎన్. వైశాలి రాజుగౌడ్ పేర్కొన్నారు. వార్డు అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా పనిచేస్తామన్నారు. వార్డులో ప్రతి ఒక్కరు ఓటు వేసి అశ్వీరదించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, వార్డ్ పెద్దలు, ప్రజలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 13వ వార్డు అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా గడప గడప ప్రచారంలో కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి జాదవ్ రాము

• హాజరైన డిసిసి అధ్యక్షులు ధారాసింగ్







తాండూర్ ఫిబ్రవరి 513వ వార్డులో కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి జాదవ్ రాము ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ఈ ప్రచార కార్యక్రమానికి డిసిసి అధ్యక్షులు ధారాసింగ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూవార్డ్ కి చెందిన కాంగ్రెస్ నాయకులతో కలిసి.. వార్డులో గడప గడపకు వెళ్లి ఓటర్లకు ఓటు వేయాలని అభ్యర్థించారు. వార్డ్ ప్రజలు చేతి గుర్తుకి ఓటు వేసి తనను గెలిపించాలని ఇంటింటికి వెళ్లి ఓటర్లను కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి జాదవ్ రాము విజ్ఞప్తి చేశారు. వార్డు సమస్యల పరిష్కా రానికి ఎల్లవేళలా అందుబా టులో ఉండి కృషి చేస్తానని ఓటర్లకు హామీ ఇచ్చారు. సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అని అన్నారు. వార్డులో ఏ సమస్య ఉన్నా తప్పకుండాపరిష్కరి స్తామని కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి జాదవ్ రాము పేర్కొన్నారు. వార్డు అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా పనిచేస్తామన్నారు. వార్డులో ప్రతి ఒక్కరు చేతి గుర్తుకు ఓటు వేసి అశ్వీరదించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నర్సిరెడ్డి,హరి గౌడ్, భీమ లింగం, మక్సుద్,లొంక బాలరాజు, శ్రీనివాస్ గౌడ్, రవీందర్ రెడ్డి, వార్డ్ పెద్దలు, ప్రజలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.